


కేశవరావు గారు మా ఊళ్లో పెద్ద జమీందారు గారు.

మూడువందల ఎకరాల భూమి వుండేది.

ఆయన తండ్రికి ఆయన ఒకే కుమారుడు. ఆయనకు ఇప్పుడు ఒకే కుమారుడు సోమలింగం.

పెద్ద భూమి, పుట్రేగాక నగలు, నగదూ ఇంట్లో వున్నాయి.

నాలుగు పెద్ద ఇళ్లు ఆ ఊళ్లో సుందర భవనాలు కట్టించారు.

ఆ కాలంలో అక్కడ విద్యాసౌకర్యాలు వుండేవి కావు. ఆయనకు చదువు అబ్బలేదు. బొటనవ్రేలు ముద్రవేశేవారు.

తన కుమారుడికి మంచి విద్యావంతుడిని చేయాలని ఆయన అభిలాష.

మామూలు జిల్లా పరిషత్ హైస్కూల్లో తన కుమారుడు చదువుకోకూడదు.

పెద్ద ఇంగ్లీషు కాన్వెంటు స్కూలులో తన కుమారుడు చదవాలని ఆయనకు మహా ఇష్టం.

బెంగళూరులోని కంటోన్‌మెంట్లోగల ఇంగ్లీషు స్కూలులో చేర్పించాలని ఆయన నిర్ణయించుకున్నాడు.

ఆ స్కూలు బిల్డింగులేవేరు. అందులో బోధించే టీచర్లే వేరు.

హైకోర్టు లాయర్లులా బ్లాకు గౌను తగిలించుకొని అంతా ఇంగ్లీషులో చెపుతారు.

అన్నం తినేటప్పుడూ నాలుగు వ్రేళ్లు ముట్టరట!

ఓ చాకు, ఓ త్రిశూలం, ఓ కత్తి అన్ని స్టెయిన్‌లెస్ స్టీలు వాడుతారు.

పది పింగాణీ ప్లేట్లు ఒక్కొక్కరి టేబులుపై వుంటాయి.

సంవత్సరానికి పదివేలే కదా!

తన తండ్రి కట్టలు కట్టలుగా పేర్చిపోయాడు నోట్ల దొంతరలు బీరువాలో.

చనిపోయేటప్పుడు విడమర్చి చెప్పాడు. వంద రూపాయల నోట్ల కట్టలు ఏభైవి, ఇరవైవి వేర్వేరుగా పెట్టానని, అర్జెంటుగా జేబులో పెట్టుకోటానికి వీలుగా!

అబ్బాయికి ఓ టీచర్ రాత్రీ పగలు ఇంటికి వచ్చి అచ్చులు, హల్లులు అహర్నిశాలు చెప్పేలా చేశాడు.

ఓ రోజు జూన్ నెలలో తండ్రి కుమారుడిని దగ్గరకి పిలిచాడు.

"అబ్బాయి! ఎంటలుతగ్గాయి!" అన్నాడు.

"తగ్గాయినాన్నా! నిమ్మరసం నిలిపివేశా!

కోడావరి బ్రాందీ వాడుతున్నా!"

"హా! వాడుతున్నావా?" తండ్రి ఆశ్చర్యంతో అడిగాడు.

"మరి విస్కీ ఏ సీజనులో మొదలు పెడుతావు?"

క్రిస్‌మస్‌కు రమ్ బాటిల్సు తెచ్చి స్టాకు చేశాను.

'రమ్ ఇన్ ద కోల్డు నైటు' అన్నారు! కుమారుడు చెప్పాడు.

"రమ్మ నాయనా! బెంగళూరు పోదాం!" తండ్రి కాన్వెంటు స్కూలులో చేర్చే ఉద్దేశంతో పిలిచాడు.

"రూములో వున్నాయి నాన్నా! ఐస్ వుంది!" కుమారుడు అదేం పట్టించుకోకుండా వైన్సు గురించి చెప్పసాగాడు.

"ఐదు వేలు డ్రాఫ్టు పంపాను బాబూ! ఇంగ్లీషు స్కూలుకు వెళుదువుగాని!" తండ్రి బతిమలాడుతూ పిలిచాడు.

"ఇంగ్లీషు స్కూలు ఏంటినాన్నా!

ఇంగ్లీషు దేశం వెళతాను! ఇంగ్లండు వెళతాను!

జవహర్‌లాల్ వెళ్లి చదివినట్టుగా లండన్‌లో చదువుతాను!

నెహ్రూ ఇందిరకు జైలు నుండి ఉత్తరాలు వ్రాసినట్టు నీకు వ్రాస్తాను.

నీవు వాటిని ప్రింటు కొట్టించి పుస్తకంలా చేయించు!

లక్షప్రతులు విదేశాలకు పంపు!

నెహ్రూ వ్రాసిన ఆ పుస్తకం లైబ్రరీ నుండి తొలగిస్తారు!

'తండ్రిగారికి కుమారుని అంకితం' అన్న పేరుతో నీది ప్రళయం వచ్చి నా సరేషలంగా వుంటుంది!" కుమారుడు చెప్పాడు తన భవిష్యత్తు కార్యక్రమం.

"గాంధీ గారిలా దక్షిణాఫ్రికా వెళ్ళుబాబూనా!

నిన్ను మహాత్ముడు అంటారు" తండ్రి కుమారుడికి చిన్నవాడని సలహా ఇచ్చాడు.

"ఉపన్యాసం చేయగలను గాంధీగారిలా!

ఉపవాసం చేయటం నాకు గిట్టదు నాన్నా!

అరెంజ్‌మెంట్స్ చేయించు, మైక్రోఫోన్, లౌడ్‌స్పీకర్, పబ్లిక్ అడ్రసు సిస్టమ్ తెప్పించు" కుమారుడు అర్జెంటుగా కావాలన్నాడు.

"ఉపన్యాసం అర్జెంటుగా ఇస్తావా?

అరేంజ్‌మెంట్సు కావాలా?

ఢిల్లీ రేడియో స్టేషన్ వెళ్లు!

ప్రధాని ప్రోగ్రాం కాన్సిలు చేయించి నీది ప్రసారం చేస్తారు!" తండ్రి మరో సలహా ఇచ్చాడు

"నాన్నా! నీవింకా పాత రోజులలోనే వున్నావు నాన్నా!

టి.వి. స్టేషన్ నుండి అడ్రస్ చేస్తే రంగుల టెలివిజన్‌లోనా ఆకారాన్ని తనవితీరా చూడాలని వుందని జయసుధ, శ్రీసుధ, ప్రియంవద, ప్రేమ కుమారి, పద్మలత, పారు, తీరు ఉత్తరాలు వ్రాస్తూ మరీమరీ కోరుతున్నారు.

ఒక్క క్షణం ఆగునాన్నా!

ఇంకో పెగ్గులాగి వస్తా!

నీతో జీవితాంతం ఇలాగే మాట్లాడగలను!

వేస్తున్నా నాన్నా!

అంటూ వంశోద్ధారకుడు వరండా దాటి గదిలోపలికి వెళ్ళి కోల్డు స్టోరేజ్ రిఫ్రిజిరేటర్ తెరిచాడు మరో పెగ్గులాగటానికి!

ఏ. నారాయణస్వామి




Edited, Printed and published by D. BHEEM REDDY for Kakatiya Publications, 5-8-55/A, Nampally Station Road, Hyderabad-500 001. Phone: 234181, Madras Office: 10, Sivasailam Street, North T. Nagar, Madras-600 017. Phone: 8252940. Printed at M/s CARD BOX COMPANY Offset Printers, Nampally Station Road, Hyderabad-500 001. Phone: 231718.